డైవర్షన్ రోడ్డు పునరుద్ధరణ

● రాకపోకలు సాగించిన ప్రయాణికులు ● తగ్గిన దూరభారం

పోలోని వాగుపై పునరుద్ధరించిన డైవర్షన్ రోడ్డు

అయిజ, ఆగస్టు 25: అంతర్రాష్ట్ర డైవర్షన్ రోడ్డును ఆర్‌అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్ పునరుద్ధరించారు. ఈ నెల 20న కురిసిన భారీ వర్షాలకు ఏపీ, కర్ణాటక రాష్ట్రాలను కలిపే నాగల్‌దిన్నె అంతర్రాష్ట్ర రహదారిపై తాత్కాలికంగా నిర్మించిన డైవర్షన్ రోడ్డు పోలోని వాగుకు వచ్చిన వరదకు పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో అంతర్రాష్ట్ర రాకపోకలు ఐదు రోజులుగా నిలిచిపోయాయి. ప్రత్యామ్నాయంగా ప్రయాణికులు ఐదు కిలోమీటర్లు అదనంగా ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. రూ.2.50 కోట్లతో అయిజ సమీపంలోని పోలోని వాగుపై వంతెన నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగానే డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ విషయమై ఈ నెల 21న, 22న నమస్తే తెలంగాణ పత్రికలో 'వరద ధాటికి కొట్టుకుపోయిన డైవర్షన్ రోడ్డు' శీర్షికతో ప్రచురితమైంది. రెండు రోజుల్లో పునరుద్ధరణ చేస్తామని ఆర్‌అండ్‌బీ అధికారులు చెప్పారు. అందుకనుగుణంగా ఆదివారం డైవర్షన్ రోడ్డును కాంట్రాక్టర్ పునరుద్ధరించారు. దీంతో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రోడ్డు గుండా అయిజ మండలంలోని తుపత్రాల, మేడికొండ, కిసాన్‌నగర్, పులికల్, రాజాపురం, బైనపల్లి, కొత్తపల్లి, ఏపీలోని నాగల్‌దిన్నె, ఎమ్మిగనూర్, ఆదోని, మంత్రాలయం, ఉరుకుంద కర్ణాటకలోని బళ్లారి రెండు రోజులు వరుస కథనాలు ప్రచురించి, అధికారుల్లో చలనం తెచ్చిన నమస్తేకు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు వరం 'సీఎం సహాయనిధి'

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

లబ్ధిదారుడికి సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల

గద్వాల,ఆగస్టు 25 : పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేటీదొడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.4.94లక్షల విలువ చేసే చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. అలాగే అదే మండలం కొండాపురం గ్రామానికి చెందిన రాజు మెరుగైన చికిత్స కోసం మంజూరైనా రూ.2.50లక్షల ఎల్‌వోసీని ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, వేణుగోపాల్, రాజశేఖర్, విజయ్‌కుమార్, రాజారెడ్డి, జంబురామన్‌గౌడ్, గోపాల్, విశ్వనాథరెడ్డి, ఆంజనేయులు, గోపాల్‌రెడ్డి, హరి, చక్రధర్‌రావు, ఉరుకుందు, హనుమంతు, చంద్రశేఖర్, వీరేశ్, నర్సింహులు పాల్గొన్నారు.

సురవరం జీవితం ఆదర్శం

● వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, ఆగస్టు 25 : పత్రిక సంపాదకుడు, రచయిత, పండితుడు , ఉద్యమకారుడు సురవరం ప్రతాపరెడ్డి జీవితం ఆదర్శమైనదని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఆదివారం సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పక్కన ఉన్న సురవరం ప్రతాపరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి తొలి ఎమ్మెల్యేగా గొల్కొండ పత్రిక సంపాదకుడుగా విశేషంగా కృషి చేశాడని ఆయన జీవితం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న విగ్రహం చుట్టూ పార్కును ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు నారాయణ, వెంకటేశ్, శంకర్‌ప్రసాద్ ఉన్నారు.

దర్గా వద్ద ప్రత్యేక పూజలు

ఖిల్లాఘణపురం, ఆగస్టు 25: మండల కేంద్రంలోని హజ్రత్ భద్రదీన్ సాహెబ్ దర్గా వద్ద ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలలో భాగంగా గంధోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై పూజలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కృష్ణాష్టమి వేడుకల్లో గోపికలు, కృష్ణుని అవతరంలో చిన్నారులు

కొత్తకోట,ఆగస్టు25 : పట్టణంలోని భారతీ విద్యామందిర్ పాఠశాలలో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, గోపికలు శ్రీకృష్ణుని అలంకరణతో కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమంతో ముగించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్యాంసుందర్‌రెడ్డి, రేవతి, సిద్ధి విలాసినితోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఈవోకు సన్మానం

వడ్డేపల్లి, ఆగష్టు 25 : మండలంలోని రామాపురం ఏఈవోగా విధులు నిర్వహించిన జయశ్రీ బదిలీకాగా ఆమెను ఆదివారం గ్రామరైతులు ఘనంగా సన్మానించారు. ఆమె స్థానంలో ఏఈవోగా భరతసింహ బాధ్యతలు చేపట్టాడు. కార్యక్రమంలో గ్రామ సహకార సంఘం ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రైతులు మహేశ్వర్‌రెడ్డి, గజేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, పుల్లారెడ్డి, సత్యారెడ్డి, విశ్వనాథరెడ్డి, అర్జున్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏఈవోను సన్మానిస్తున్న రైతులు

నేటి నుంచి కృష్ణస్వామి బ్రహ్మోత్సవాలు

- 26న శ్రీ కృష్ణస్వామి జననం
- 27న స్వామివారి రథోత్సవం
- 28న పల్లకీ సేవ, పారువేట



కృష్ణస్వామి మూలవిరాట్

ఉత్సవాలకు ముస్తాబైన కృష్ణస్వామి ఆలయం

మల్దకల్, ఆగస్టు 25 : మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో స్వయంభూగా వెలిసిన శ్రీకృష్ణస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 26నుంచి 28వ తేదీ వరకు మూడురోజుల పాటు ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏడాది శ్రావణమాసం అష్టమి మొదలు కొనిదశమి వరకు నిర్వహిస్తారు. 26వ తేదీ సోమవారం ఉదయం 9గంటలకు బిందెసేవా, స్వామివారికి అభిషేకం. రాత్రి 12: 05 గంటలకు కృష్ణస్వామి జననం, భాగవతం, పారాయణం, ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అలాగే 27వ తేదీ మంగళవారం ఉదయం 9గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 12:30 గంటలకు బలి, మహా నైవైద్యం, రాత్రి 11: 45 గంటలకు స్వామివారి ఉట్లోత్సవం, రాత్రి 12 గంటలకు కుంభం, పల్లకీ సేవ, రాత్రి 12: 05 గంటలకు స్వామి వారి రథోత్సవం, సర్కారి సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 28వ తేదీ బుధవారం ఉదయం 9గంటలకు బిందెసేవ, సాయంత్రం 5 గంటలకు పల్లకీ సేవ, పారువేట, పద్యాలు, రాత్రి 7గంటలకు సర్కారి సేవ, తీర్థ ప్రసాదాలు వితరణతో కార్యక్రమాలు ముగుస్తా యని ఆలయ ఈవో పురేందర్ కుమార్ తెలిపారు. ప్రతి ఏడాది స్వామివారి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయని ఆలయ వైర్మన్ రామకృష్ణ తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోని భక్తులే కాక ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు.

సౌకర్యాలు పూర్తి చేశాం..

స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈవో పురేందర్‌కు మార్ తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, అలాగే ఆలయ పరిసరాలలో పరిశుభ్రతకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామన్నారు. మూడురోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, అందుకని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేసేట్లు పేర్కొన్నారు.

రుణమాఫీకి కొర్రీలు వద్దు

పాన్‌గల్,ఆగస్టు25: ఆగస్టు15వ తేదీలోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పి ఇప్పుడు ఎందుకు కొర్రీలు పెడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీపై అనేక అంక్షలు పెట్టి రైతులను మోసగించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు.

ఎంజీకేఎల్ఐ కాల్వకు మరమ్మతులు

పాన్‌గల్,ఆగస్టు 25: మండలకేంద్రంతోపాటు వెంగలాయిపల్లి, జమ్మాపూర్ వెళ్లే ఎంజీకేఎల్ఐ కాల్వలో పేరుకుపోయిన మట్టి, చెదారం వంటి పూడికతీత పనులను ఆదివారం చేపట్టినట్లు నీటిపారుదలశాఖ సహాయ అధికారి సుఖేందర్‌నాయుడు తెలిపారు. రైతుల సంక్షేమం దృష్ట్యా సాగునీరు అందించాలనే ఎక్సైజ్‌శాఖ మంత్రి ఆదేశాలతో జేసీబీల ద్వారా మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ఒకటి, రెండు రోజుల్లో ఆయా గ్రామాల్లో కాల్వకు మరమ్మతులు చేపట్టి సాగునీరు చివరి ఆయకట్టుకు అందేలా చర్యలా చేపడతామని పేర్కొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

గద్వాల అర్బన్, ఆగస్టు 25 : నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో కూడా పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు నర్సింహ, కిరణ్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వివిధ ప్రైవేట్ విద్యా సంస్థలను ఆదివారం వారు పరిశీలించారు. ఈ క్రమంలో ఆదివారం కూడా ప్రైవేట్ విద్యా సంస్థలు నిబంధనలు విరుద్ధంగా విద్యార్థులకు తరగతులు నిర్వహించడంపై ఏంటని ప్రశ్నించారు. నిబంధనలకు పాటించని పాఠశాలలను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారిపై చర్యలు తీసుకోకపోతే నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు.

మన గుడి- మన బాధ్యత విజయవంతం

పోచమ్మ ఆలయాన్ని తీర్చిదిద్దిన జాగృతం సభ్యులు

పెబ్బేరు, ఆగస్టు 25 : పెబ్బేరు మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న మన గుడి మన బాధ్యత కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నది. వారంలో ఒక రోజు పట్టణంలోని ఒక ఆలయాన్ని శుభ్రం చేసి సంప్రోక్షణ చేయాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏడో వారం అయిన ఆదివారం పోచమ్మ ఆలయాన్ని శుభ్రపరిచారు. ఆలయాన్ని శుద్ధి చేసి రంగులద్దడమే గాకుండా.. ఆలయం ముందు సీసీ బెడ్ వేశారు. ఆలయం చుట్టు పక్కల పరిసరాలను శుభ్రం చేశారు పెబ్బేరు హిందూ జాగృతం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో వంద మంది సభ్యులు పాల్గొని అందంగా తీర్చిదిద్దారు.

లైన్‌మెన్‌కు సన్మానం

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 25: ఎర్రవల్లి మండలంలోని షేక్‌పల్లిలో విద్యుత్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బాలస్వామి లైన్‌ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందాడు. షేక్‌పల్లి గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించిన బాలస్వామికి పదోన్నతి లభించినందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. పదోన్నతిపై వెళ్తున్న బాలస్వామిని బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, రవిరెడ్డి సన్మానించి ఉన్న తస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. లైన్‌ఇన్‌స్పెక్టర్‌గా బాలస్వామి కేటిదొడ్డి మండలానికి బదిలీపై వెళ్లాడు.



బాలస్వామిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నీటిఎద్దడి తీర్చాలని ఎమ్మెల్యేకు వినతి

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట,ఆగస్టు 25 : పట్టణంలోని 11వ వార్డులో మంచినీటి ఎద్దడి తీర్చాలని ఆదివారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి కోఆప్షన్ సభ్యులు మిషేక్, కాలనీ వాసులు సుజ్ఞానం, జేసీ రత్నం వినతిపత్రం అందజేశారు. 11వ వార్డులో కొంత కాలంగా మంచి నీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారని, ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని, సమస్యను తీర్చాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి బోరు మోటరు, విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అందుకు కృతజ్ఞతలు తెలిపారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

కొత్తకోట, ఆగస్టు 25 : మండలంలోని అప్పరాల గ్రామానికి చెందిన నరుకుల ఆంజనేయులు కుమారుడు అరుణ్‌కుమార్‌కు తమిళనాడులో ఓ ప్రముఖ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు వచ్చింది. విద్యార్థి ఆర్థిక ఇబ్బందులో ఉన్నాడనే విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అందుకు ఆయన స్పందించి ఆదివారం రూ. 25వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాసన్న, బీచుపల్లియాదవ్ పాల్గొన్నారు.

ఆలయ ఈవోకు ఉత్తమ అవార్డు

అవార్డు అందుకుంటున్న ఈవో పురేందర్ దంపతులు

అలంపూర్, ఆగస్టు 25: విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలను గుర్తించి తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు వారు ఈవో పురేందర్‌కుమార్‌కు అవార్డు ప్రదానం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ ఈవో దంపతులను ట్రస్ట్ బాధ్యులు దైవజ్ఞశర్మ సన్మానించి అవార్డు ప్రదానం చేశారు. సామాజిక సేవలో అనునిత్యం శ్రమిస్తున్న ఈవోకు అవార్డు రావడంపై ఆలయ సిబ్బంది, అర్చకులు ఆనందశర్మ, విక్రాంతశర్మ హర్షం వ్యక్తం చేశారు.

భారతీయ సంస్కృతి గొప్పది

గద్వాలటౌన్, ఆగస్టు 25 : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనవని, అందులో యజ్ఞాలు, యాగాలకు ప్రత్యేక స్థానం ఉందని మాజీ డీఎస్పీ, వైదిక ధర్మ, యజ్ఞ ప్రచారకురాలు నళిని అన్నారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని దయానంద విద్యా సమితి ఆధ్వర్యంలో ఆదివారం వేదనగర్‌లోని దయానంద విద్యా మందిరంలో సామూహిక యజ్ఞాన్ని నిర్వహించారు. యజ్ఞ నిర్వహణకు ముఖ్య వక్తగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని ధర్మాల కంటే హిందూ ధర్మం ఉత్తమమైందని, సనాతన ధర్మాలకు మూలం హిందూ ధర్మమని అన్నారు. మనిషి జీవనం సాగించేందుకు పంచభూతాలే ఆధారమని, ఆ పంచభూతాలను శుద్ధి, పవిత్రం చేసేందుకు మూలధారాలు యజ్ఞాలని చెప్పారు. పాశ్చత్యాదోరణిని విడనాడాలని సూచించారు. శ్రావణ మాసంలో యజ్ఞాలు, హోమాలు నిర్వహించడం ద్వారా సకల పాపాలు తొలగి ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారన్నారు.

యజ్ఞంలో పాల్గొన్న 108మంది దంపతులు...

శ్రావణమాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సామూహిక యజ్ఞంలో 108 మంది దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యసమాజ్ అధ్యక్షుడు విఠల్‌రావు ఆర్య, పుట్టశ్రీనివాస్, అరుణప్రతాప్‌రెడ్డి, సత్యకుమార్, హరిచరణ్ పాల్గొన్నారు.

యజ్ఞాన్ని నిర్వహిస్తున్న దంపతులు

డబుల్ బెడ్రూం సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

సమస్యలను తెలియజేస్తున్న కాలనీ వాసులు

వనపర్తి టౌన్, ఆగస్టు 25 : డబుల్ బెడ్రూం ప్రాంగణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ కృష్ణయ్య చెప్పారు. జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీవాసులతో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, భగీరథ నీరు ఒకటో బ్లాక్ నుంచి 9వ బ్లాక్ వరకు మాత్రమే వస్తున్నాయని, మిగతా బ్లాక్‌లకు మంచినీరు రావడం లేదని వారు చెప్పారు. వీధి లైట్లు లేకపోవడంతో పాములు, తేళ్లు, విష సర్పాలతో ఆందోళన చెందుతున్నామని , సీసీ రోడ్లు వేయాలని, బెడ్రూంల చుట్టు ఉన్న పిచ్చిమొక్కలు, చెట్లు పారిశుధ్య కార్మికులతో తొలగించాలని తమ దృష్టికి కాలనీవాసులు తీసుకొచ్చినట్లు తెలిపారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్‌ను కాలనీవాసులు శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎం.డీ మునీరుద్దిన్, సర్దార్‌ఖాన్, మండ్ల రాజు, ఎం.డీ నిరంజన్, పొన గంటి రమేశ్, రవికుమార్‌చారి, వినోద్, ఖాజా, నర్సింహ, రమేశ్, రవికుమార్, రియాజ్, వెంకటేశ్, శ్రీను, రాజేశ్వరి, విష్ణు, శేఖర్‌గౌడ్, మహ్మద్ ఖలీల్ ఉన్నారు.

పాండురంగస్వామి ఆలయ కమిటీ ఏర్పాటు

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

ఆత్మకూరు, ఆగస్టు 25 : మండలంలోని మూలమల్ల గ్రామ పాండురంగస్వామి ఆలయ నూతన కమిటీని ఆదివారం గ్రామ పెద్దలు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా ఉల్ఫాల యుగంధర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా వినయ్‌కుమార్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, కోశాధికారిగా వేణుగోపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ పురోహితులుగా శ్రీధర్‌జ్యోషి, గౌరవ అధ్యక్షులుగా సత్యనారాయణరెడ్డి, రాజేందర్‌రెడ్డి, పద్మావెంకటేశ్వర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతురెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గడ్డం భీమన్న, గజేంద్ర రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

అయిజ, ఆగస్టు 25: తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలకు చాలిచాలనీ బడ్జెట్‌ను కేటాయిస్తూ వసతి గృహాల విద్యార్థులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని బీజేపీ నాయకులు శేఖర్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని బీసీ సంక్షేమ వసతి గృహాన్ని ఆయన సందర్శించి ప్రభుత్వం అందజేస్తున్న మెనూ వివరాలను విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో వారానికి ఆరుగుడ్లు, ఆరు పండ్లు అందజేసేవారని, ప్రస్తుతం వారానికి ఒక గుడ్డు ఇస్తున్నారంటే సంక్షేమ వసతి గృహాల విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుందన్నారు. మూడుపూటలా అన్నం పెడితే విద్యార్థులు న్యూట్రిషన్ లోపంతో విద్యపై దృష్టి పెట్టలేకపోతున్నారన్నారు. బీసీలపై కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి వ్యతిరేకిగా వ్యవహరిస్తుందన్నారు. బీసీ హాస్టళ్లలో వసతుల కల్పనపై దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరమన్నారు. కలెక్టర్లు వసతి గృహాల్లో నిద్ర చేయడంకాదు, నిధులు కేటాయించి నాణ్యమైన మెనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు అరటి పండ్లు అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, తిరుమలేశ్, పరశురాం, గోపాల్, వీరేంద్ర, వినోద్, రమేశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీసీవసతి గృహ విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, ఆగస్టు 25 : మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మీబాయి ఆదివారం ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డుకు ఈనెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 18ఏండ్ల లోపు వారు బాల బాలికలు ఈ అవార్డుకు అర్హులని తెలిపారు. వివిధ ఆవిష్కరణలు, సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణ క్రీడలు, సంస్కృతం, సైన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ ఇతర రంగాలలో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. ఆన్‌లైన్‌లో http:/awards.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో మహాలక్ష్మీ పూజ

వనపర్తి టౌన్, ఆగస్టు 25 : జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహాలక్ష్మీ పూజ ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని, వేంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పండితులు పూజలు నిర్వహించారు. అదేవిధంగా సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమిని నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త రఘునాథాచార్యులు చెప్పారు. ఉదయం 9గంటలకు అభిషేకం, సాయంత్రం 6గంటలకు అర్చనలు, ప్రసాద నివేదన , ఊయల సేవ, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు చెప్పారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుంచి టెక్కలయ్య ఉర్సు

కొత్తకోట,ఆగస్టు 25 : పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారి పక్కనే ఉన్న దర్గా సయ్యద్ వాహేద్ అలీషా ఖాద్రి(టెక్కలయ్య) ఉర్సు ఆదివారం నుంచి మంగళవారం వరకు నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతులు అబ్దుల్ వహిద్ ఖాద్రి తెలిపారు. ఆదివారం 7గంటలకు గంధోత్సవం పీఠాధిపతి అబ్దుల్ వహిద్ ఖాద్రి ఇంటి నుంచి బయలుదేరి పొట్టి శ్రీరాములు చౌరస్తా గుండా రాత్రి 11గంటలకు దర్గా చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సోమవారం ఉత్సవాలు, 27న మధ్యాహ్నం దర్గా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

టీఎన్‌జీవో భవన్‌పై అసత్య కథనాలు

● టీఎన్‌జీవో అధ్యక్షుడు నాగార్జున్ గౌడ్

గద్వాల అర్బన్, ఆగస్టు 25 : కొన్ని రోజులుగా టీఎన్‌జీవో భవన్‌పై సామాజిక మాధ్యమాలలో అసత్య ఆరోపణలు వస్తున్నట్లు టీఎన్‌జీవో అధ్యక్షుడు నాగార్జున్ గౌడ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. టీఎన్‌జీవో సంఘం 1968లో అప్పటి సంఘం సభ్యుల చందాలతో ఫ్లాట్ 6 నుంచి 10 వరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ స్థలం తెలంగాణ ఉద్యోగుల సంఘం వారికే చెందింది, ఈస్థలంలో నిర్మాణం చేపట్టి ముందు వరుసలో ఉన్న 2 షాపులను అద్దెకు ఇచ్చినట్లు తెలిపారు. 2010లో సంఘం నిధులు రూ.7 లక్షలు, అప్పటి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.5 లక్షలు మొత్తం రూ.12లక్షలతో సమావేశ హాల్‌ను నిర్మించామన్నారు. ఈ సమావేశ హాల్‌ను అందరూ వినియోగిసున్నారని, అయితే ఇటీవల సమావేశ హాల్‌ను అద్దెకు ఇచ్చినందుకు కొందరూ కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. నూతన సమావేశ హాల్‌ను కొద్దిరోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

పాన్‌గల్,ఆగస్టు25: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ సూచించారు. ఆదివారం మండలకేంద్రంలో పలు వీధులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటినిల్వలతో ప్రాణాంతక రోగాల బారినపడే అవకాశం ఉందన్నారు. ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలు, తలుపులకు దోమల తెరలు వాడాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్య